12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్.టి.ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 271 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా బుధవారం 7 అక్టోబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 271 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, WED 7 OCTOBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

# ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..

## రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు



- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి
- ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా

ఆరా తీశారు.రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.



## టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి..

### నేతలకు కీలక సూచనలు

- తిరువూరు టీడీపీ వివాదంపై రంగంలోకి దిగిన పల్లా శ్రీనివాసరావు
- ఎమ్మెల్యే కొలికపూడి, బాలకోటయ్యలకు కీలక సూచనలు
- దెందులూరు టోల్‌ప్లాజా ఘటనపైనా విచారణ
- చింతమనేని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న శ్రీనివాసరావు
- క్రమశిక్షణ పాటించాలని నేతలకు స్పష్టం

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల పరిష్కారంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. తిరువూరు నియోజకవర్గంతో పాటు దెందులూరు ఎమ్మెల్యేకు సంబంధించిన వివాదాలపై ఆయన లోతుగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో సంబంధిత నేతలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, వారి నుంచి వివరణ కోరారు.ముందుగా,

- మిగతా 2లో

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం

- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల కు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీం కోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును

- మిగతా 2లో

## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం



- మిగతా 2లో



## వాయు సేన కొత్త అధిపతిగా.. ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్

పెన్ పవర్ డెస్క్:భారత వాయుసేన 29వ నూతన అధిపతిగా ఎయిర్ మా ర్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితుల య్యారు. ప్రస్తుతం వాయుసేన వైస్ చీఫ్‌గా సేవలందిస్తున్న ఆయన, అక్టోబర్ 31 నుంచి

వివరాలు 2లో..



## 5 అసెంబ్లీ,1 లోక్‌సభకు బైపోల్స్..

### అక్టోబర్ 9న ఎన్నికల ఫలితాలు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం ,కేంద్రపాలిత ప్రాం తం పుదుచ్చేరిలో ఐదు అసెంబ్లీ స్థానాల కు, ఒక లోక్‌సభ నియోజకవర్గానికి మంగళవారం ఉప ఎన్నికలు జరిగాయి. పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో తమిళనాడులోని

వివరాలు 2లో..



## ఒక్క మిల్లీమీటర్ మా భూభాగంలోకి వచ్చినా తీవ్ర పరిణామాలు తప్పవు

### దక్షిణ కొరియాకు ఉత్తర కొరియా హెచ్చరిక

వివరాలు 2లో..

## ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

### పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, ప్రియాంక..

- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల భారీ నిరసన
- పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి ర్యాలీ
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన రాహుల్ గాంధీ
- రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆకాశవాణి భవన్‌లో బైఠాయించి కొనసాగుతున్న ఆందోళన



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను

- మిగతా 2లో



## చిన్న పరిశ్రమలకు రూ.10వేల కోట్లు పెట్టుబడులు..

### రవాణా రంగానికి మాస్టర్ ప్లాన్: కేంద్ర కేబినెట్

**ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా 2 కీలక చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి రూ.10వేల కోట్ల కేటాయింపుతో పాటు.. రవాణా అండ్ లాజిస్టిక్స్ రంగాన్ని సమన్వయం చేయడానికి 'ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ' ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.**

పెన్ పవర్ డెస్క్: దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో వృద్ధి దశలో ఉన్న కంపెనీలకు ఈ 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్' ద్వారా ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడులు అందనున్నాయి. ఇప్పటివరకు మార్కెట్లో ఉన్న మెజారిటీ ఫండ్స్ అన్నీ కేవలం ప్రారంభ దశలో ఉన్న మైక్రో పరిశ్రమలకే పరిమితం కావడం వల్ల గ్రోత్-స్టేజ్ క్యాపిటల్ కొరత తీవ్రంగా ఉంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకే ప్రభుత్వం రూ. 10వేల కోట్లతో ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తోందని కేంద్రం వెల్లడించింది.

- మిగతా 2లో

## పాక్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ ఇంటెలిజెన్స్.. ఇద్దరి అరెస్ట్

- ఆపరేషన్ ఫైర్‌వాల్-2026తో పాక్ గూఢచర్య ముఠా గుట్టురట్టు
- విశాఖ నేవీ స్థావరాల సమాచారమే లక్ష్యంగా కుట్ర
- 13 మంది నేవీ సిబ్బంది సహా 18 మందిపై నిఘా
- విశాఖ, కోయంబత్తూర్‌లలో ఇద్దరిని అరెస్ట్ చేసిన అధికారులు
- డబ్బు కోసం రహస్య సమాచారం చేరవేసినట్లు ఆరోపణలు

- మిగతా 2లో





## హొర్ముజ్ లో వాణిజ్య నౌకపై క్షిపణి దాడి..

### 11 మంది భారతీయ నావికులకు గాయాలు

పెన్ పవర్ డెస్క్:హొర్ముజ్ జలసంధి సమీపంలోని ఒమన్ తీరంలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఎంటీ ఆన్ పీస్ వాణిజ్య నౌకపై క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో నౌకలో ఉన్న

- మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్ల భయంతోనే వైసీపీ కోర్టులకు వెళుతోంది

- బీసీల సంక్షేమంపై వైసీపీకి చిత్తశుద్ధి లేదన్న మండిపల్లి
- 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామన్న మంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిదే విజయమని ధీమా

పెన్ పవర్ డెస్క్:స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందనే భయంతోనే వైసీపీ కోర్టులను ఆశ్రయిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి



- మిగతా 2లో

# రాయవరంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన



**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్ 6:**
గూడూరు మండలం రాయవరం గ్రామంలో రూ.99 లక్షల శాసనసభ్యుల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో రహదారి నిర్మాణంతో ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగనుందని ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
ఎన్.టి.ఆర్ జిల్లా । కృష్ణా । గుంటూరు । పల్నాడు । బాపట్ల

# ఉత్తమ స్థాయిలో ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలి

**గుంటూరు,పెన్ పవర్,అక్టోబర్ 6:**
సాధారణ పురపాలక ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమగ్రంగా సన్నద్ధం కావాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ సూచించారు. గుంటూరు వైద్య కళాశాల ఆడిటోరియంలో మంగళవారం జరిగిన ప్రాంతీయ సమాయత్త సమావేశంలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తే ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చిన్న పొరపాట్లు కూడా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. మున్సిపల్ పరిపాలన కమిషనర్, డైరెక్టర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలను తప్పులు లేకుండా సిద్ధం చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాలను ముందుగానే పరిశీలించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, గ్రీన్ కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.





గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత తక్కువ సమయంలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని, అధికారులు ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. బ్యాలెట్ బాక్సుల ద్వారా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ముందుగానే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులపై వెంటనే స్పందించాలని సూచించారు. మున్సిపల్ శాఖ ప్రాంతీయ సంచాలకులు సూర్యదేవర హరికృష్ణ మాట్లాడుతూ గుంటూరు ప్రాంతంలో 33 మున్సిపాలిటీలు ఉండగా, ప్రస్తుతం 24 మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మిగిలిన మున్సిపాలిటీల ఎన్నికలు కోర్టు ఆదేశాల మేరకు ఉంటాయని వెల్లడించారు.సమావేశంలో మున్సిపల్ అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు



**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 6:**
గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు అన్నారు.
గుంటూరు రూరల్ మండలం లాల్‌పురం గ్రామంలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక వసతుల పథకం నిధులు రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు వైద్య పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీతో పాటు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామస్థాయిలోనే ప్రాథమిక వైద్యం అందుతుందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామీణ ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నూతన ఆరోగ్య కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు, రాష్ట్ర రైతు మీడియా సమన్వయకర్త గింజుపల్లి వెంకటేశ్వరరావు, గుంటూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి లీలా మల్లేశ్వరరావు, గుంటూరు రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంథం సురేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# విజయవాడ ఉత్సవ్ కు రండి వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారికి ఆహ్వానం పలికిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.




**విజయవాడ, పెన్ పవర్,అక్టోబర్ 06:**
విజయవాడలో అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్--2.0కు హాజరు కావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పశ్చిమ బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేత సువేందు అధికారిని ఆహ్వానించారు. సోమవారం కలకత్తా లోని సచివాలయ భవనం నబన్నా సభాఘర్ లో సువేందు అధికారిని కలిసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. విజయవాడలో నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్--2.0కు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. అక్టోబర్ 11 నుంచి 20 వరకు పది రోజుల పాటు జరిగే విజయవాడ ఉత్సవ్‌లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా, వినోద కార్యక్రమాలతో పాటు ప్రత్యేక ఆకర్షణగా మెగా కార్నివాల్, వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ప్రదర్శనలు, కళా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామ్మోహన్ నాయుడు వివరించారు.విజయవాడ నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా “వన్ సిటీ -- వన్ సెలబ్రేషన్” భావనతో ఉత్సవ్--2.0ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విజయవాడ ఉత్సవ్--2.0లో సువేందు అధికారి పాల్గొని, విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని వీక్షించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి సువేందు అధికారి.. తప్పక హాజరవుతానని స్పష్టం చేశారు.

# సకాలంలో వర్షాలు కురవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రత్యేక పూజలు





**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 06,**
పశ్చిమ నియోజకవర్గం 18వ డివిజన్‌లోని శ్రీ రాజ్యలక్ష్మీ సమేత లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో వరుణ హోమం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలోగుంటూరుపశ్చిమ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో రైతుల సుభిక్షం, సకాలంలో వర్షాలు, పాడి పంటల సమృద్ధి కోసం వరుణ హోమాలు, యాగాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వైష్ణవ ఆలయాల్లో వరుణ హోమాలు, శైవ ఆలయాల్లో సహస్ర ఘటాభిషేకాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు దైవబలం కూడా తోడైతే రైతులకు మరింత మేలు జరుగుతుందని గళ్ళా మాధవి పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలు అడ్డుకోవాలన్న జగన్ ఆలోచనలు.. అనైతికం, అప్రజాస్వామికం : ప్రత్తిపాటి
## అభివృద్ధికి సహకరించాల్సిన తన నైతిక ధర్మాన్ని జగన్ విస్మరిస్తున్నారు : ప్రత్తిపాటి
## ఓటమి తప్పదని తెలిసే ప్రజాక్షేత్రంలో పోరాటానికి వెనకడుగు వేస్తున్నారు : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 06 :**



అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిస్థానంలో ఉండి ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బలవంతపు ఏకగ్రీవాలు, నామినేషన్ల అడ్డగింతలు, అభ్యర్థుల్ని బెదిరించడం, బరిలో నిలిచినవారిని భయపెట్టేందుకు ఏకంగా చంపేయడం వంటి అప్రజాస్వామిక చర్యల్ని అడ్డగోలుగా ప్రోత్సహించారు. జగన్. వైసీపీ నేతలు నాడు తమ దుర్మార్గపు పోకడలతో స్థానిక ఎన్నికల్లో గెలిచి, నిస్సిగ్గుగా సంబరాలు చేసుకున్నారు. అటువంటి వారు నేడు ప్రజాస్వామ్యయుతంగా, ఎన్నికల నియమావళి ప్రకారం రాష్ట్రంలో నిర్వహించనున్న స్థానిక ఎన్నికల్ని అడ్డుకునేందుకు తప్పుడు కారణాలతో కోర్టుల్లో నిరాధారమైన కేసులు వేయడం సిగ్గుచేటు. బీసీ రిజర్వేషన్ల అమలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై వైసీపీ సానుభూతిపరులు న్యాయస్థానాలకు తప్పుడు సమాచారం అందిస్తూ, వ్యవస్థల్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఆరువారాల్లో స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలన్న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలపైనా వైసీపీ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించడం.. కచ్చితంగా అప్రజాస్వామికమే. బీసీలకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి.. వారికి రాజకీయంగా న్యాయం చేయాలన్న కూటమి ప్రభుత్వ సదాశయాన్ని కూడా జగన్ నీరుగారుస్తున్నాడు. 34 శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటూ ఏకంగా సుప్రీం తలుపుతట్టాడు. తన పాలనలో బీసీలను రాజకీయంగా అణగదొక్కిన జగన్.. నేడూ అదే పంథాను అనుసరిస్తున్నాడు. జగన్ .. వైసీపీనేతల వైఖరి ముమ్మాటికీ అనైతికత.. అప్రజాస్వామికమే. ప్రజలు స్థానిక ఎన్నికల్ని త్వరగా నిర్వహించాలని కోరుతున్న తరుణంలో వారి అభిప్రాయాలకు విరుద్ధంగా జగన్. వైసీపీ వ్యవహరించడం సిగ్గుచేటు. చట్టపరమైన అభ్యంతరాలపై న్యాయస్థానాల్ని ఆశ్రయించడం సహజంగా జరిగేదే. కానీ వైసీపీ మాత్రం కూటమిప్రభుత్వంపై అక్కసుతో, రాజకీయ స్వలాభంతో ప్రజలకు, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తోంది. ఓటమి తప్పదని తెలిసే.. జగన్ ప్రజాక్షేత్రంలో పోరాటానికి వెనకడుగు వేస్తున్నారు.
సకాలంలో ఎన్నికలు జరపకుంటే రాష్ట్రానికి వచ్చే కేంద్ర నిధులు ఆగిపోతాయని తెలిసినా జగన్ తన కుట్రలు కొనసాగించడం ప్రజాద్రోహం కాదా? గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన కన్నా... తన పట్టింపులు, పంతాలు, రాజకీయాలకే జగన్ ప్రాధాన్యత ఇస్తున్న జగన్ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు. స్థానిక సమరంలో ఓటమి తప్పదని తెలిసే జగన్.. ప్రజాక్షేత్రంలో పోరాటానికి వెనకడుగు వేస్తున్నారు అభివృద్ధికి సహకరించాల్సిన నైతికధర్మాన్ని విస్మరిస్తున్న జగన్ కు భవిష్యత్ లో మరోసారి తగిన గుణపాఠం చెబుతారు.

# మున్సిపల్ ఎన్నికలకు టీడీపీ శంఖారావం పూరించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్
## వైసీపీపై ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు

**పెన్ పవర్, కృష్ణాజిల్లాఉయ్యూరు, అక్టోబర్ 06**
ఉయ్యూరు: ఉయ్యూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అభివృద్ధి అంశంపై ఎన్నికల బరిలోకి రావాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.
ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యాఖ్యలు పాయింట్ల వారీగా:
వైసీపీకి ఓటేస్తే సంఘవిద్రోహ శక్తులకు బలం చేకూర్చినట్టే అని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి జాతర కొనసాగుతోంది అని పేర్కొన్నారు.
గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను ప్రజలు మరోసారి పునరావృతం చేయవద్దని సూచించారు.
అభివృద్ధిపై పోటీకి రావాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.
అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని హితవు పలికారు.
వైసీపీ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూ, సైకో లక్షణాలు ఉన్నవారే ఆ పార్టీ నాయకత్వాన్ని అభిమానిస్తారని వ్యాఖ్యానించారు.
అయితే వైసీపీకి చెందిన సామాన్య కార్యకర్తలు వాస్తవాలను ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు.



ఉయ్యూరు మున్సిపల్ ఎన్నికలకు ఇదే శంఖారావమని, ఎన్నికల సమరానికి టీడీపీ సిద్ధంగా ఉందని ప్రకటించారు.
అఖండ మెజార్టీతో ఉయ్యూరు మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.
అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ లక్ష్యమని పేర్కొంటూ, మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# త్రికోటేశ్వరుని భక్తులకు ఆహ్లాదకర కానుక
## రూ.2 కోట్లతో కోటప్పకొండ గిరి ప్రదక్షిణ రోడ్డున నగరవనం ప్రారంభం

**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 06:**
ప్రసిద్ధ శైవక్షేత్రమైన కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి క్షేత్రానికి విచ్చేసే భక్తులు, ప్రకృతి ప్రేమికులకు సరికొత్త ఆహ్లాదాన్ని పంచేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ రోడ్డు పక్కన రూ. 2 కోట్ల వ్యయంతో తీర్చిదిద్దిన నూతన నగరవనం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ మరియు పర్యావరణ శాఖల మంత్రికొణిదెపవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాల పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలని స్పష్టం చేశారు. ఆలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే కాకుండా భక్తులకు మానసిక ప్రశాంతతను అందించేపవిత్రనిలయాలుగాతీర్చిదిద్దుతున్నామని, పవిత్ర గిరి ప్రదక్షిణ చేసే వేలాది మంది భక్తులకు ఈ నగరవనం చక్కటి సేదతీర్పునిస్తుందని ఆకాంక్షించారు. స్థానికంగా కోటప్పకొండ వద్ద నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై, నగరవనంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కోటప్పకొండ అభివృద్ధికి, పర్యావరణ ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌లకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోటప్పకొండను సమగ్ర పర్యావరణ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నగరవనంలో భక్తుల రక్షణ, పారిశుధ్యం, తాగునీరు, పిల్లల ఆటస్థలాలు, విశ్రాంతి షెల్టర్ల నిర్వహణలో రాజీ పడకూడదని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి, అటవీ శాఖ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజానీకం మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.








# యు.పి.ఎస్.సి. సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్ సంక్షేమశాఖ అధికారి ఇ.జగ్గయ్య



**విజయవాడ: పెన్ పవర్,అక్టోబర్ 6,**

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సంచాలకులు ఆదేశాల మేరకు యు.పి.ఎస్.సి. సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఇ.జగ్గయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్టీఆర్ జిల్లాకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన బి.సి., ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను పూర్తి చేసి, బయోడేటాతో పాటు 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, విద్యార్హత, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు లేదా తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర ధృవీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను అటెస్టేషన్ చేయించి దరఖాస్తుకు జతపరచి, అక్టోబర్ 20,2026 లోపు సంబంధిత చిరునామాలో నేరుగా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఖాళీ దరఖాస్తు ఫారాలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ స్టడీ సర్కిల్ వద్ద ఉచితంగా పొందవచ్చని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక స్క్రీనింగ్ టెస్ట్ ప్రాతిపదికన జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు బి.సి. భవన్, గొల్లపూడి, విజయవాడలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణా కాలంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి కార్యాలయం, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ ఒ ఎ.పి. బి.సి. స్టడీ సర్కిల్, 74-2-1/5, పండరిపురం, విజయవాడ -- 520007 నందు సంప్రదించాలని లేక సెల్ నంబర్లు 9505094349, 9966849937, 8688855255 నందు కూడా సంప్రదించవచ్చని తెలిపారు.

# ఇంజనీరింగ్ విద్యార్థికి రూ.5 వేల ఆర్థిక సాయం



**గూడూరు, పెన్ పవర్,అక్టోబర్ 6**

ఆర్థిక ఇబ్బందులతో చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఇంజనీరింగ్ విద్యార్థికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. గూడూరు మండలం రాయవరం గ్రామానికి చెందిన కొత్త నాగ వెంకట అనిల్ కుమార్ మచిలీపట్నంలోని వైజేఆర్‌డీఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సీఐసీ (ఏఐ, డీఎస్) చదువుతున్నాడు. తండ్రి లేకపోవడంతో తల్లి సంపాదించే ఆదాయం కుటుంబ అవసరాలకే సరిపోకపోవడం, కళాశాల దూరంగా ఉండటంతో రాకపోకల ప్రయాణ ఖర్చులు భారంగా మారడంతో విద్యార్థి చదువుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ఈ విషయాన్ని విద్యార్థి తాత చిదంబరరావు, శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవికి వివరించారు. దీంతో స్పందించిన నాగరవి కప్పలదొడ్డిలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థికి ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.5 వేల నగదు అందజేశారు. విద్యార్థి పట్టుదలతో చదువుకుని జీవితంలో స్థిరపడిన అనంతరం సమాజానికి తనవంతు సేవ చేయాలని ఆకాంక్షించారు. చదువుకు అండగా నిలిచిన నాగరవికి విద్యార్థి తాత చిదంబరరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బూసం సాయిబాబు, బళ్ళ నాగేశ్వరరావు, అనిల్, చిదంబరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొకనారాయణపాలెంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన



**గూడూరు, పెన్ పవర్, అక్టోబర్ 6:**

గూడూరు మండలం కొకనారాయణపాలెం గ్రామంలో రూ.1.33 కోట్ల ాూాజ× నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతోపాటు పరిసర గ్రామాల మధ్య రాకపోకలు, అనుసంధానం మరింత మెరుగుపడనున్నాయి. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేట టపాసు దుకాణాలపై చర్యలు తీసుకోవాలి : రావు సుబ్రహ్మణ్యం



**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 06 :**

చిలకలూరిపేట పట్టణంలో జాతీయ రహదారి పక్కన బాణసంచా దుకాణాల వల్ల ప్రాణ నష్టం జరుగుతోందని, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం పల్నాడు జాయింట్ కలెక్టర్ సంజనా శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు.

ఇటీవల జాతీయ రహదారి పక్కన ఓ బాణసంచా దుకాణం పేలి ఒకరు మృతి చెందడం, మరికొందరు గాయపడటం వ్యాపారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు.

అనుమతులకు మించి సరుకు నిల్వ చేయడం, సరైన ఫైర్ సేఫ్టీ పాటించకపోవడం, రహదారిని ఆనుకుని దుకాణాలు ఏర్పాటు చేయడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీపావళి నేపథ్యంలో హోల్‌సేల్, రిటైల్ వ్యాపారం జోరుగా సాగుతుండగా, వందలాది మంది కొనుగోలుకు వస్తారని, అలాంటి సమయంలో ప్రమాదం జరిగితే భారీ ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కొందరు అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారి వెంట ఉన్న దుకాణాలను తొలగించి, రిటైల్ దుకాణాలను ఊరికి దూరంగా పొలాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. తీసుకున్న చర్యలను లిఖితపూర్వకంగా తమ పార్టీ కార్యాలయానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై స్పందించిన జేసీ సంజనా శ్రీహర్ష. తప్పనిసరిగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని, తీసుకున్న చర్యల వివరాలను తెలియజేస్తామని హామీ ఇచ్చారని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు కారంపూడి బ్రహ్మనాయుడు విద్యార్థులు ఎంపిక




**పెన్ పవర్ కారంపూడి అక్టోబర్ :-- 7**

ఈనెల 3,4 తేదీలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికల జట్ల ఎంపికలు బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగినవి.

ఈ ఎంపికలలో బ్రహ్మనాయుడు స్కూల్ విద్యార్థులు హర్షిత,అఖిల,మాధురి,రేవతి, జస్లిక, హర్షద్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ సేషిరెడ్డి తెలిపారు.

ఎంపిక కాబడిన విద్యార్థులు అందరూ కూడా ఈనెల 10,11, 12 వ తేదీ లలో బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరఫున ప్రాతినిధ్య వహిస్తారని పాఠశాల పిడి మరియు స్టేట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ఐ స్వర్ణరాజు తెలిపారు.

ఎంపిక కాబడిన విద్యార్థిని, విద్యార్థులను మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు స్వర్ణ రాజు, అమల, సుష్మిత లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు బోదనేతర సిబ్బంది అభినందించారు.

# నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో 'జెన్-జీ' సదస్సు యువత ఉన్నతే దేశ ప్రగతికి సోపానం

**వైఫల్యాలకు కుంగిపోక పట్టుదలతో గమ్యాన్ని ముద్దాడండి..**
**ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పిలుపు**







**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 06:**

నేటి యువతరం భవిష్యత్తు కోసం వేచిచూసే తరం కాదని, దేశ భవిష్యత్తును సరికొత్తగా నిర్మించే అపార సత్తా ఉన్న అద్భుత తరమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 'జెన్-జీ (+వఅ౼)' ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో ఆత్మీయంగా ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ చదువు, నైపుణ్యం, క్రమశిక్షణ, ఆరోగ్యం, సాంకేతిక పరిజ్ఞానం అనే పంచ సూత్రాలను విద్యార్థులు తమ నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా నిజ జీవితంలో విజయాలు సాధించి, ఆ విజయాలు తమ కుటుంబానికే కాకుండా గ్రామానికి, నియోజకవర్గానికి, దేశానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. మీ ఉన్నతే మన నియోజకవర్గ భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తు అని విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా విద్యార్థుల బంగారు భవిత కోసం యువత భవితకు భరోసా పేరిట పది కీలక మార్గదర్శకాలను ఎమ్మెల్యే వివరించారు. కేవలం ఇంజనీరింగ్ డిగ్రీ సర్టిఫికెట్లతో సరిపెట్టుకోకుండా కంప్యూటర్, ఆంగ్ల భాష, కమ్యూనికేషన్, డిజిటల్ స్కిల్స్ వంటి ఆధునిక నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్టార్టప్‌లు, చిన్న వ్యాపార అవకాశాల ద్వారా ఇతరులకు సైతం ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నేటి సాంకేతిక విప్లవంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగాలు తీసేస్తుందని భయపడకుండా, దానిని అందిపుచ్చుకుని సమర్థవంతంగా ఉపయోగించుకునే సాంకేతిక పట్టు సాధించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా నిజానిజాలు సరిచూసుకున్న తర్వాతే ఇతరులకు పంపాలని హెచ్చరించారు. సమయాన్ని ఎంతో విలువైనదిగా భావించిప్రతిరోజూస్కిల్‌డెవలప్‌మెంట్,దేహదారుఢ్యం, కుటుంబానికి సమతుల్యంగా కేటాయించాలన్నారు. సరైన పోషకాహారం, నిత్య వ్యాయామం, తగిన నిద్రతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఒక్క తప్పుడు నిర్ణయం బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుందని గుర్తుచేస్తూ మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే సంపాదన,పొదుపు, పెట్టుబడులు,అనవసర అప్పులు చేయకపోవడం వంటి ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశం, సమాజం పట్ల బాధ్యతగా ఉంటూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక్క పరీక్ష లేదా ఉద్యోగ ఇంటర్వ్యూలో విఫలమైనంత మాత్రాన జీవితం ముగిసిపోదని, వైఫల్యాలకు కుంగిపోకుండా పట్టుదలతో మళ్లీ ప్రయత్నించాలని ధైర్యం చెప్పారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానాలిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దాహార్తి తీర్చే బృహత్ ప్రాజెక్ట్: రూ.91.13 కోట్లతో 'అమరజీవి జలధార' పనులకు ఘనంగా శంకుస్థాపన

**-కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుచూపుతో అడుగులు వేస్తోంది:ఎమ్మెల్యే**
**-చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇది గొప్ప వరం.. ప్రతి ఇంటికీ శుద్ధ జలమే మా లక్ష్యం**
**-కోటప్పకొండ శివకుటుంబం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించిన స్థానిక శాసనసభ్యులు**



**నర్సరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 06:**

నర్సరావుపేట నియోజకవర్గ ప్రజల చిరకాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ ఆధ్వర్యంలో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. జల్ జీవన్ మిషన్ 2.0 -- అమరజీవి జలధార పథకం కింద రూ.91.13 కోట్ల అంచనా వ్యయంతో మంజూరైన తాగునీటి సదుపాయ పనులకు మంగళవారం కోటప్పకొండ శివకుటుంబం వద్ద అత్యంత ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య ప్రారంభకులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ప్రజల బాగోగులు, సంక్షేమం, సమగ్ర అభివృద్ధి పట్ల ఎంతో ముందుచూపుతో కార్యాచరణ రూపొందించి అడుగులు వేస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమస్యలను గుర్తించి యుద్ధప్రాతిపదికన పరిష్కారాలు చూపుతున్నాం. ఇందులో భాగంగానే నర్సరావుపేట నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, శివారు ప్రాంతాల ప్రజలు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలకు శాశ్వత ముగింపు పలకడమే మా సంకల్పం అన్నారు. ఇప్పుడు రూ.91.13 కోట్ల భారీ నిధులతో ప్రారంభమైన ఈ జల్ జీవన్ మిషన్ 2.0 - అమరజీవి జలధార ప్రాజెక్ట్ నియోజకవర్గ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ దక్కిన ఒక పెద్ద తాగునీటి వరప్రసాదం. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ, ప్రతి ఇంటికీ శుద్ధమైన, సురక్షితమైన, నాణ్యమైన రక్షిత మంచినీటిని నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ బృహత్ ప్రాజెక్టు నిర్మాణంలో ఎక్కడా రాజీపడకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి త్వరితగతిన ప్రజల దాహార్తిని తీర్చేలా అందుబాటులోకి తీసుకురావాలి అని కాంట్రాక్టర్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్) అధికారులు ప్రాజెక్టు సమగ్ర వివరాలను వెల్లడిస్తూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సుదీర్ఘ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణ, అవసరమైన ప్రాంతాల్లో నూతన ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ట్యాంకులు) నిర్మిస్తున్నామని, ఈ పథకం పూర్తయితే నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి అనేది ఇక ఉండదని వివరించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి సహస్ర ఘటాభిషేక మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు

**వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**





**నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 06:**

నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని ఇసపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలోమంగళవారంనిర్వహించినసహస్ర ఘటాభిషేక మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, నేత్రపర్వంగా జరిగింది. ఈ పుణ్య కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆచరించారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కి ఆలయ కమిటీ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు మరియు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో శాస్త్రోక్తంగా సాగిన సహస్ర ఘటాభిషేక క్రతువులో ఆయన పాల్గొన్నారు. అమ్మవారి మూలవిరాట్టుకు విశేష పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందజేసి, అమ్మవారిశేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలంతా కలిసికట్టుగా ఇలాంటి ఆధ్యాత్మిక మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. శ్రీ మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షాలతో నరసరావుపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, అన్నదాతలు పాడిపంటలతో సుభిక్షంగా జీవించాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి సాధించాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందించేందుకు ఆలయ నిర్వాహకులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సహస్ర ఘటాభిషేక మహోత్సవానికి ఇసపాలెం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలి



**మచిలీపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 6**

న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదుల సంఘంఆధ్వర్యంలోరిలేనిరాహారదీక్షలుప్రారంభించారు .ఈసందర్భంగాబాలాజీమాట్లాడుతూ న్యాయవాదులకు ప్రాణ రక్షణ కరువైందని, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో న్యాయవాదులపై జరుగుతున్న దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో న్యాయవాదుల రక్షణ చట్టానికి ఆమోదం తెలిపి వెంటనే అమలు చేయాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కోరారు. జూనియర్ న్యాయవాదులకు హామీ ఇచ్చిన రూ.10 వేల ఆర్థిక సాయం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 9 వరకు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు తుంగల హరిబాబు, కార్యదర్శి సర్వ లలితకుమారి,పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మీరు అడిగినవన్నీ చేస్తా పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తా ఎమ్మెల్యే నసీర్





**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 06,**
పాఠాలుబాగా చదువుతున్నారా ? అర్థమవుతున్నాయా ? స్కూల్ బ్యాగ్స్ బాగున్నాయా ? మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉందా ? ఇంకా మీ పాఠశాలకు ఏమి కావాలి ? పాఠశాలకు మీరు అడిగినవన్నీ చేస్తాను. మంచి మార్కులు తెచ్చుకుని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కు గిఫ్ట్ ఇస్తారా ?" అని విద్యార్థులతో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ముచ్చటించారు. మంగళవారం స్థానిక 54వార్డులో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. అందులో భాగంగా భారత్ పేట మున్సిపల్ పాఠశాలను డీఈవో షేక్ సలీం బాషా, ఎంఈవో ఖుద్దూస్ తో కలిసి సందర్శించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, వంట గది, పాఠశాల ప్రాంగణం, తరగతి గదులను పరిశీలించారు. ప్రతి రోజూ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాటామంతీ కలిపారు. పాఠశాలలో విద్యా విధానం, విద్యార్థుల ప్రోగ్రెస్ గురించి ఆరా తీశారు. పాఠశాలకు ఏమేమి సదుపాయాలు కావాలో ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం 600 మంది వరకు విద్యార్థులు ఉన్నారని, అదనపు తరగతి గదులు అవసరమని ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై డీఈవో, ఎంఈవోలతో ఎమ్మెల్యే నసీర్ చర్చించారు. వీటితోపాటు పాఠశాలలకు అవసరమైన మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో పాఠశాలను తీర్చిదిద్దుతామని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. విద్యా కిట్లు, పాఠ్య పుస్తకాలు అందించడంతోపాటు తల్లికి వందనం ద్వారా విద్యార్థుల భవితకు భరోసానిస్తున్నట్లు చెప్పారు. కేవలం విద్య మాత్రమే కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్ డెవపల్ మెంట్ లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

54 వార్డులో పర్యటన

స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ 54వ వార్డులో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి శానిటేషన్, మంచినీటి సరఫరా వంటి అంశాలపై ఆరా తీశారు. కొందరు నీరు దుర్వాసన వస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో వెంటనే సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. నీటిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, క్లోరినేషన్ సక్రమంగా జరగాలని ఆదేశించారు. శానిటేషన్ విషయంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. డ్రెయిన్లలో సిల్ట్ తీత పనులు చేపట్టాలని సూచించారు.

## పోలేరమ్మ తల్లి గుడి ఆవరణంలో బస్సులు ఆటోలు నిలపొద్దు
## కారంపూడి పోలీసులకు గ్రామ పెద్దలు వినతి

**పోలేరమ్మ తల్లి గుడి ఆవరణంలో బస్సులు ఆటోలు నిలపొద్దు**
**కారంపూడి పోలీసులకు గ్రామ పెద్దలు వినతి**






**పెన్ పవర్ కారంపూడి వెంకటేష్**
**పెనుగొండ్ల అక్టోబర్ 6:--**
స్థానిక కారంపూడి బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న పోలేరమ్మ తల్లి దేవాలయం ముందు ఆర్టీసీ బస్సులు, ఆటోలు నిలిపివేసి ప్రత్యామ్నాయ స్థలాన్ని మార్చాలని కోరుతూ బుధవారం కారంపూడి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీ.ఐ) కి గ్రామ పెద్దలు వినతి పత్రాన్ని అందజేశారు.. కారంపూడి పట్టణ వాసులతోపాటు చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు ప్రతిరోజు పోలేరమ్మ తల్లిని దర్శించుకోవడానికి వస్తుంటారు. అయితే కారంపూడి నుండి దాచేపల్లి మార్గంలో నడిచే బస్సు, ఆటోలు దేవాలయం ముందు నిలిపోతుండటంతో భక్తులు గుడిలోకి వెళ్ళటానికి ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో రహదారి చాలా ఇరుకుగా ఉండటం వల్ల ఈ బస్సులు, ఆటోలు, నిలుపుదల కారణంగా నిరంతరం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని ఈ క్రమంలో ఇప్పటికే పలుమార్లు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని బస్సులను ఆటోలను వేరేచోట నిలిపేలా చర్యలు తీసుకోవాలని వారు సి.ఐ నీ కోరారు. గ్రామ పెద్దల నుంచి వినతి పత్రాన్ని స్వీకరించిన కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సమస్య తీవ్రతను గురించి తక్షణమే స్పందించారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే బస్సులు ఆటోలు పార్కింగ్ స్థలాన్ని మార్చడంపై ఆర్టీసీ డిపో మేనేజర్ ను తో మాట్లాడి సమన్వాయంతో సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణానికి చెందిన గ్రామ పెద్దలు (పెద్దకాపు) బొమ్మిన శ్రీనివాసరావు, బొమ్మిన శేషగిరిరావు, గణితి అమరయ్య, తోట నరసింహారావు ( అబ్బాయి), జక్కా నరసింహారావు, వీరయ్య, పలిసెట్టి హనుమంతరావు, ఆపరేటర్ (కొండ) చింతపల్లి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు...

## బయో స్టిమ్యులెంట్స్ తయారీ, విక్రయ కేంద్రాల్లో విస్తృత తనిఖీలు
## జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్. తిరుమలాదేవి





**విజయవాడ: పెన్ పవర్,అక్టోబర్ 06,**
జిల్లాలో బయో స్టిమ్యులెంట్స్ తయారీ, విక్రయ కేంద్రాల్లోవ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్. తిరుమలాదేవి ఆధ్వర్యంలో విజయవాడ సబ్ డివిజన్ పరిధిలోని జక్కంపూడి, భవానీపురం, అంబాపురం ప్రాంతాల్లోని తయారీ, విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ముడి పదార్థాల కొనుగోలు, సరఫరా వివరాలు, ఉత్పత్తి పరిమాణం, నిల్వలు, కొనుగోలు--విక్రయ బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, ఎ2 రికార్డులు, ఫారం-హ తదితర రికార్డులను అధికారులు పరిశీలించారు. అలాగే బయో స్టిమ్యులెంట్ ఉత్పత్తులపై లేబులింగ్, క్యూఆర్ కోడ్, తయారీ, విక్రయానికి సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా మెస్సర్స్ సదాశివ ఆగ్రో కెమికల్స్, విజయవాడ సంస్థ ప్రాంగణంలో సుమారు 85 కిలోల ఉత్పత్తి, రూ.1,53,000/- విలువైన ఎరువులు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ లోని క్లాజ్ 20(సి), క్లాజ్ 35 నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో సంబంధిత ఉత్పత్తుల అమ్మకాలను తక్షణమే నిలుపుదల చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ఉల్లంఘనపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్. తిరుమలాదేవి మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ అందేలా శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ ఇన్‌పుట్స్ తయారు చేసే, నిల్వ చేసే లేదా విక్రయించే సంస్థలపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులు లైసెన్సు కలిగిన అధీకృత డీలర్ల వద్ద నుంచే ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఉత్పత్తుల లేబులింగ్, బ్యాచ్ నంబర్, తయారీ వివరాలు, క్యూఆర్ కోడ్ తదితర వివరాలను పరిశీలించిన అనంతరం మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.

## జిల్లాలో ఆరు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం
## జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ






**గుంటూరు, పెన్ పవర్,అక్టోబర్ 6 :**
జిల్లాలో ఆరు నూతన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. గ్రామీణ ప్రజలకు ముంగిట్లోనే మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో నూతన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 265 ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ కేంద్రాల ద్వారా గ్రామాల్లోనే 105 రకాల మందులు, 14 రకాల ఉచిత వైద్య పరీక్షలు అందుబాటులోకి కూటమి ప్రభుత్వం తీసుకువచ్చింది. గుంటూరు జిల్లాలో పెదపలకలూరు పి.హెచ్.సి పరిధిలో లాలుపురం, చేబ్రోలు పి.హెచ్.సి పరిధిలో చేబ్రోలు 2, కొలకలూరు పి.హెచ్.సి పరిధిలో కొలకలూరు (ఉత్తర), కటీవరం, ఈమని పి.హెచ్.సి పరిధిలో ఈమని - 1, ఈమని - 2 లలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం అయ్యాయి.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో గుంటూరు జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల చెంతకు ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సంజీవని వంటి ప్రాజెక్టులు అమలు చేస్తూ ఆరోగ్య భరోసా కల్పిస్తుందని చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యకర జీవనం సాగిస్తూ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మక్కెన పద్మావతి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ ఇ.అన్నపూర్ణ, వైద్య ఆరోగ్య శాఖ డి.పి.ఎం సుజాత, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో న్యూ షావోలిన్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ
## కటా, స్పారింగ్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు



**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 06 :**
రాజమండ్రిలోనిర్వహించిన జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో చిలకలూరిపేట సి.ఆర్. క్లబ్‌లోని న్యూ షావోలిన్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు బంగారు పతకాలు సాధించారు.

అక్టోబర్ 4వ తేదీన రాజమండ్రిలోని శ్రీకృష్ణ సాయి కళ్యాణ మండపంలో ఎస్.ఎం. కుంగ్‌ఫూ మాస్టర్ నాగరాజు నేతృత్వంలో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మాస్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో న్యూ షావోలిన్ కుంగ్‌ఫూ అకాడమీకి చెందిన విద్యార్థులు కటా, స్పారింగ్ విభాగాల్లో పాల్గొన్నారు.

సహస్ర, రెన్విక, మోక్షిత, యుక్తిక, సాయి, గగన్, వేదాన్, అష్రఫ్, పూజితశ్రీ, శశాంక్, అమన్, ఎం.డి. బాషా, ఉదయ్, రోహిణి, జనన్య, నిహాంత్ రెడ్డి, తేజ తదితర విద్యార్థులు తమ తమ విభాగాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ స్థానిక సి.ఆర్. క్లబ్‌లో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ షావోలిన్ కుంగ్‌ఫూ అకాడమీ మాస్టర్లు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ లావు సతీష్, కాళిదాసు, హరిబాబు రెడ్డి, రమేష్‌తో పాటు సి.ఆర్. క్లబ్ పెద్దలు పాల్గొని విజేతలను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా డాక్టర్ లావు సతీష్ మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా బాలికలకు చిన్ననాటి నుంచే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇప్పించడం ద్వారా ఆత్మరక్షణ నైపుణ్యాలతో పాటు మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు.

మాస్టర్ విక్రమ్ మాట్లాడుతూ సి.ఆర్. క్లబ్ ఆవరణలో మార్షల్ ఆర్ట్స్ తరగతులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన క్లబ్ సెక్రటరీ పావులూరి శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో విద్యార్థులను జాతీయ స్థాయి పోటీలకు పంపిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు పోటీల్లో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి అకాడమీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు.

రానున్న రోజుల్లో చిలకలూరిపేటలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ 9వ జాతీయ స్థాయి టోర్నమెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మాస్టర్ విక్రమ్ తెలిపారు. అలాగే సి.ఆర్. క్లబ్ ఆవరణలో ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 7 గంటల వరకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో అకాడమీ చీఫ్ ఎస్.కె. దరియావలి, మాస్టర్ యడ్ల సురేష్, పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు, కుర్చేటి బ్రహ్మయ్య, కాకి ప్రసాద్, ఇన్‌స్ట్రక్టర్లు ఎస్.కె. రబ్బాని, సాకేత్, సుధీర్, ఖమృద్దీన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించిన వేముల బాలరాజు
## పల్నాడు జిల్లా విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిన వేముల బాలరాజు





**చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 06 :**
చిలకలూరిపేట : విజయవాడలో నిర్వహించిన 8వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్--2026 పోటీలలో పల్నాడు జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల బాలరాజు కాంస్య పతకం సాధించి పల్నాడు జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటారు.శారీరక ప్రతికూలతలను అధిగమిస్తూ క్రీడా రంగంలో అచంచలమైన పట్టుదలతో ముందుకు సాగుతున్న బాలరాజు రాష్ట్ర స్థాయి పోటీలలో పతకం సాధించడం విశేషమని పలువురు అభినందించారు. ఆయన సాధించిన ఈ విజయం పల్నాడు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులు అందించగా, పల్నాడు జిల్లా ప్రజలు, క్రీడాభిమానులు, టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ వేముల బాలరాజుకు అభినందనలు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ విజయం రాబోయే జాతీయ స్థాయి పోటీలలో మరిన్ని విజయాలకు నాంది కావాలని, దేశ స్థాయిలోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

"వికలాంగత విజయానికి అడ్డంకి కాదని, ఆత్మవిశ్వాసం, కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని వేముల బాలరాజు విజయం మరోసారి నిరూపించింది" అని పలువురు నాయకులు కొనియాడారు.

## వైద్యం కోసం ఏ ఒక్కరూ అప్పుల పాలుకాకూడదు తూర్పు ఎమ్మెల్యే నసీర్






**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 06,**
ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచంలా నిలుస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం స్థానిక తూర్పు కార్యాలయంలో 76 మందికి రూ.1.46 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నిరుపేదల ప్రాణాలను నిలబెట్టడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి వరంగా మారిందని చెప్పారు. నియోజకవర్గంలో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులకు ప్రభుత్వం నుంచి సహకారం లభిస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ సరైన వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని వేగవంతంగా అందిస్తోందన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందడంలో తీవ్ర జాప్యం జరిగేదని, అయితే ఇప్పుడు దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నేరుగా బాధితులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు మరియు ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్ లేదా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది అప్పులపాలైన కుటుంబాలకు ఈ సహాయం ఎంతో మేలుచేస్తుందన్నారు.ఆర్థిక సహాయం అందుకోవడంతో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. వైద్య ఖర్చుల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న సమయాన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కొండంత అండగా నిలిచారని బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

## చిరుమామిళ్లలో విద్యార్థులకు క్రీడా వసతులు
## నూతన రన్నింగ్ ట్రాక్‌ను ప్రారంభించిన కలెక్టర్ కృతిక శుక్ల



**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, అక్టోబర్ 06 :**
పల్నాడు జిల్లా చిరుమామిళ్లలోని నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ రన్నింగ్ ట్రాక్‌ను జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఘనంగా ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ట్రాక్‌ను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ విశేష ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు. చిన్ననాటి నుంచే ఆటల్లో పాల్గొనడం వల్ల శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఆమె స్పష్టం చేశారు. పాఠశాలల్లో క్రీడా మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ఈ నూతన రన్నింగ్ ట్రాక్‌ను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఘాతుకం రాచకొండ లక్ష్మయ్య



**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 06,**

స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలి, ప్రజాపాలన పునఃప్రారంభం కావాలి, కేంద్రం నుంచి రూ. 3,700 కోట్ల 16వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాల అభివృద్ధికి విడుదల కావాలి--- ఇదీ కోట్లాది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష డబుల్ ఇంజిన్ కూటమి ఆరాటం. కానీ, "నేను అధికారంలో లేకపోతే ఈ రాష్ట్రం నాశనమైపోయినా పర్లేదు" అన్న అహంకారంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్వార్థ రాజకీయాల కోసం ఆంధ్రా నోటికాడి కూడును లాగేస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రూరత్వం చూస్తుంటే ప్రతి పౌరుడి రక్తం మరుగుతోంది

హైకోర్టు ప్రజాస్వామ్య రక్షణకు పచ్చజెండా ఊపి, ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేస్తే. సంతోషించాల్సింది పోయి, అర్ధరాత్రి అపరాత్రి అనకుండా సుప్రీంకోర్టు తలుపులు తడుతూ ఎన్నికలను ఆపాలని ఈ వైఎస్సార్‌సీపీ, నాయకులు వేస్తున్న కుట్రలు జగన్మోహన్ రెడ్డి ఉన్మాద రాజకీయాన్ని నగ్నంగా బయటపెడు తున్నాయి. గతంలో తన ఐదేళ్ల తుగ్లక్ పాలనలో సరిగ్గా ఎన్నికలు జరపక, 15వ ఆర్థిక సంఘానికి చెందిన రూ. 615 కోట్ల నిధులను కేంద్రం నుంచి రాకుండా ముంచేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డి దే ఇప్పుడు మళ్లీ అదే క్రూరత్వంతో, 16వ ఆర్థిక సంఘం విడుదల చేయాల్సిన రూ. 3,700 కోట్ల అభివృద్ధి నిధులను అడ్డుకుని, పల్లెలను అంధకారంలోకి నెట్టడమే ధ్యేయంగా దుర్మార్గపు రాజకీయం చేస్తున్నారు, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు

## సకాలంలో వర్షాలు కురవాలి.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి





**రావూరిపేటలో భక్తిశ్రద్ధలతో వరుణ యాగం**

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, కొండమ్మ**

**చీరాల, అక్టోబర్ 6, (పెన్ పవర్ ) :**

రాష్ట్రం పచ్చని పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని, సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం వరుణ యాగాన్ని నిర్వహించారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఉదయం 6:54 గంటలకు ఏకకాలంలో నిర్వహించిన వరుణ యాగంలో భాగంగా చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం రావూరిపేట గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కనక నాగారపమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు, యాగ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ధర్మపత్ని బాలకొండమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కాలువలు, జలాశయాలు నిండాలని, రైతులకు వ్యవసాయానికి అవసరమైన నీరు సమృద్ధిగా అందాలని వారు ఆకాంక్షించారు.

రైతుల సంక్షేమం, ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర సస్యశ్యామల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కోరారు. సాగు, తాగునీటి కొరత లేకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ వరుణ యాగం ప్రాధాన్యత సంతరించుకుంది.

## రూ.1.74 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### చీరాల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం : ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





**వేటపాలెం, అక్టోబర్ 6, (పెన్ పవర్) :**

వేటపాలెం నుంచి రావూరు రోడ్డు మీదుగా పందిళ్లపల్లి కనెక్టింగ్ రోడ్డు వరకు రూ. 1.74 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించి ప్రజల రాకపోకలను సులభతరం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ రోడ్డు పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలతో పాటు విద్యార్థులు, రైతులు, వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా చీరాల నియోజకవర్గంలో రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీపై అసత్య ప్రచారాలకు చట్టపరమైన చర్యలు

**విజయవాడ, పెన్ పవర్,అక్టోబర్ 6:**



గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ పేరు, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబుపై అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొండిశెట్టి సురేష్ బాబు హెచ్చరించారు. భారత రాజ్యాంగం, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ ఎన్నికల సంఘంలో నమోదు చేయబడిన రాజకీయ పార్టీ అని ఆయన తెలిపారు. పార్టీ ప్రతిష్ఠకు, తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ప్రచారం చేస్తున్న వారిపై పరువునష్టం సహా న్యాయపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అసత్య ప్రచారాలు, ఆరోపణలపై రాష్ట్ర హోంశాఖ, సమాచార శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదు చేసినట్లు సురేష్ బాబు తెలిపారు. చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకునేలా అధికారులను కోరినట్లు చెప్పారు.

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ వైద్యుల జాతీయ పార్టీ తరఫున పోటీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు సమావేశాలు నిర్వహించి పార్టీ నాయకులు, అభ్యర్థులను ఎన్నుకుంటామని వెల్లడించారు.

పార్టీ పేరును, పార్టీ అధ్యక్షులను అగౌరవపరిచే విధంగా వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం విమర్శలు, ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని కొండిశెట్టి సురేష్ బాబు స్పష్టం చేశారు.

## 25 లక్షల మందికిపైగా భక్తులు వస్తారని అంచనా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 06,**

ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా దసరా మహోత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలకు 25 లక్షల మందికిపైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని.. అందుకు తగ్గట్లు సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టామని వెల్లడించారు.

మంగళవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం సమావేశ మందిరంలో దసరా ఉత్సవాలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన మంత్రుల బృందం (జీవోఎం).. అధికారులతో సమావేశమైంది. మంత్రులు సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్రతో పాటు స్థానిక శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, కమిషనర్ కె.రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులతో పాటు ఈవో వీకే శీనా నాయక్ తదితరులు హాజరైన సమావేశంలో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారి భద్రత, సౌకర్యాలు, సులభ దర్శనానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖల సమన్వయంతో చేసిన ఏర్పాట్లతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన వినూత్న కార్యాచరణనుకలెక్టర్,పోలీస్ కమిషనర్ వివరించారు.



భక్తుల రాకపోకలు, దర్శన క్యూలైన్లలో సౌకర్యాలు, పార్కింగ్ ఏర్పాట్లు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, కమాండ్ కంట్రోల్ కేంద్రం తదితర అంశాలపై రూపొందించిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ప్రణాళికలవిజయవంతానికిప్రజాప్రతినిధులు,అధికారులు, ధర్మకర్తలమండలి సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

సమావేశంఅనంతరంమంత్రిఆనంరామనారాయణరెడ్డి మీడియాతోమాట్లాడారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యంత సంతృప్తికర దర్శనం లభించేలా, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, రవాణా తదితర అంశాల్లో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మూడు క్యూలైన్లలోనూ అన్ని రోజులపాటు ఉచిత దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈసారి రైల్వే సహకారంతో ఏడువేల మంది సామర్థ్యంతో మూడో హోల్డింగ్ ఏరియాను కూడా ఏర్పాటు



చేశామని.. హోల్డింగ్ ఏరియాల్లో అన్న ప్రసాదాన్ని కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 24 గంటలూ సేవలందించే సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ)అందుబాటులో ఉంటుందన్నారు. దసరా ఉత్సవాలతో పాటు సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ జరగనున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 14న రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రత, ఇతర అంశాల పరంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామని, అలాగే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా దసరా ఉత్సవాలకు వచ్చే అవకాశం ఉన్నందున, వారి పర్యటనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కుటుంబంతో కలిసి మూలా నక్షత్రం రోజున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణకు సమష్టిగా కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో మెరుగైన ఆరోగ్య పరిరక్షణ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 06,**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సులభంగా అందించడంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.

మంగళవారం మైలవరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 36 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. డీఎంహెచ్‌వో ఎ.శ్రావణబాబు తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కీలకంగా



నిలుస్తాయన్నారు. ప్రజలు తమకు సమీపంలోనే అందుబాటులో ఉన్న ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు ఉచితంగా మందులు, అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాయని



పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో భాగస్వాములై ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ రామయ్య, ప్రత్యేక అధికారి మౌనిక, తహసిల్దార్ అబ్దుల్ దరియా, స్థానిక అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో త్వరలో మొబైల్ క్రెచ్ కేంద్రం

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 06,**

గుంటూరులో పనిచేసే మహిళలు, పేద కుటుంబాలకు చెందిన చిన్నారుల కోసం మొబైల్ క్రెచ్ కేంద్రాల ఏర్పాటుకుచర్యలుచేపట్టారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), మొబైల్ క్రెచెస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంతో పాటు గుంటూరులోనూ ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.గుంటూరునగరపాలక సంస్థ కమిషనర్ ఆధ్వర్యంలో నగరంలో మూడు ప్రాంతాల్లో క్రెచ్ కేంద్రాలనుగుర్తించారు.ముఖ్యంగాపనిచేసేమహిళలకు, వారి కుటుంబ సభ్యులకు ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి. చిన్నారులకు సురక్షితమైన సంరక్షణ, అవసరమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. కేంద్రాల నిర్వహణ కోసం ఆయా



ప్రాంతాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎంపిక చేసి, ఒక్కో కేంద్రానికి ముగ్గురు సభ్యుల చొప్పున ఎనిమిది రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మొబైల్ క్రెచెస్ సంస్థ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

త్వరలో ఎండీ ఆధ్వర్యంలో మూడు కేంద్రాల్లో ఒక కేంద్రాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా గుంటూరు పట్టణ ప్రాంతాల్లో మొబైల్ క్రెచ్ కేంద్రాల గుర్తింపు, ఏర్పాటు, నిర్వహణకు సహకరిస్తున్న మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మిని ఐఎంసీ సెక్యూరిటీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు కరోలినా బ్రోజోవ్స్కా, సనా, మొబైల్ క్రెచెస్ ప్రతినిధులు గర్వ్ నగర్, సాయి కృష్ణ కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్రాల ఏర్పాటుకు మెప్మా అధికారులు అందిస్తున్న నిరంతర సహకారం, సమన్వయం, మార్గదర్శకత్వాన్ని ప్రతినిధులుఅభినందించారు.చిన్నారులకుసురక్షితమైన , నాణ్యమైన బాలల సంరక్షణ సేవలు అందించేందుకు సంబంధిత సంస్థల సమన్వయంతో కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.

## సర్వే నంబర్లపై పూర్తి పరిశీలన తప్పనిసరి భూముల రిజిస్ట్రేషన్లలో అప్రమత్తత అవసరం

**చీరాల సబ్‌రిజిస్ట్రార్‌కు వీఆర్వో షేక్ బాషా వినతిపత్రం**

**చీరాల, అక్టోబరు 6, (పెన్ పవర్) :**

చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా భూముల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని వీఆర్వో షేక్ బాషా కోరారు. నకిలీ, ఫోర్జరీ పత్రాలతో భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లకు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున సంబంధిత రికార్డులు, హక్కు పత్రాలు, దస్తావేజులను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం మాత్రమే రిజిస్ట్రేషన్‌కు ఆమోదం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు చీరాల సబ్‌రిజిస్ట్రార్‌కు వీఆర్వో షేక్ బాషా వినతిపత్రాన్ని అందజేశారు.



కొత్తపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని 1 నుంచి 101 వరకు, 107 నుంచి 109 వరకు, 366 నుంచి 440 వరకు, 551 నుంచి 740 వరకు, 762 నుంచి 786 వరకు, 833 నుంచి 841 వరకు, 908 నుంచి 909 వరకు ఉన్న సర్వే నంబర్లకు సంబంధించి ఎవరైనా క్రయవిక్రయాలు లేదా రిజిస్ట్రేషన్ కోసం దస్తావేజులు సమర్పించినట్లయితే, వాటిని ముందుగా క్షుణ్ణంగా పరిశీలించాలని వినతిపత్రంలో కోరారు.

సదరు సర్వే నంబర్లకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు, హక్కు పత్రాలు, దస్తావేజులు, భూమి వివరాలను సంబంధిత అధికారుల ద్వారా నిర్ధారించిన అనంతరం మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. అనుమానాస్పదంగా ఉన్న పత్రాలు లేదా సర్వే నంబర్లు తమ దృష్టికి వచ్చినప్పుడు తొందరపడి రిజిస్ట్రేషన్ చేయకుండా, పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించిన తరువాత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

భూముల ధరలు పెరుగుతున్న పరిస్థితుల్లో అక్రమ లావాదేవీలకు అవకాశం లేకుండా రిజిస్ట్రేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని వీఆర్వో షేక్ బాషా కోరినట్లు తెలిపారు.

# సోలార్ విద్యుత్‌తో బిల్లుల భారం తగ్గించుకోవచ్చు

## చీరాల క్యాంపు కార్యాలయంలో 'విద్యుత్ సేవా సేతు' కార్యక్రమం

**చీరాల, అక్టోబర్ 6, (పెన్ పవర్):**

చీరాల క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విద్యుత్ సేవా సేతు' కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి సూర్య ఘర్--ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులుతెలిపారు.అర్హతకలిగినగృహవినియోగదారులకు అందించే సబ్సిడీ, దరఖాస్తు విధానం, నెట్ మీటరింగ్, సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఒకే వేదిక ద్వారా అందిస్తున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ ఇంటి పైకప్పుపై సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్







బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు పునరుత్పాదకఇంధనవినియోగాన్నిపెంచుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో పాటు బ్యాంకు రుణాలు, సాంకేతిక మార్గదర్శకాలు, సోలార్ వెండర్ల సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజలకు ఈ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నేరుగా అందించడమే లక్ష్యంగా సేవా సేతు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఏపీసీపీడీసీఎల్ పరిధిలో అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో సేవా సేతు అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చీరాల నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సోలార్ విద్యుత్ ప్రయోజనాలను పొందాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు

## ఎమ్మెల్యే డా. బూర్లరామాంజనేయులు

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 06,**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతోగుంటూరునగర పాలక సంస్థ పరిధిలోని,16వ డివిజన్లోని బొంతపాడు గ్రామాలలో రూ.20.2 లక్షల వ్యయంతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం, బుడంపాడు గ్రామంలో రూ.1.23 కోట్ల వ్యయంతో నిర్మించిన పలు సిసి రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణ పనులకు ప్రారంభోత్సవాలు,రూ.1.89 కోట్ల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్లు మరియు డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే 16 వ డివిజన్లోని బుడంపాడు మరియు బొంతపాడు గ్రామాలలో పలు సిసిరోడ్లుమరియుడ్రైన్లనిర్మాణ పనుల ప్రారంభోత్సవాలు మరియుశంకుస్థాపనచేసిశిలాఫలకాలనుఆవిష్కరించారు . అనంతరం శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గడిచిన రెండేళ్ల కాలంలోనే ఒక్క16 వ డివిజన్ రూ.41.48 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, అందులో భాగంగా ఈరోజు బుడంపాడు మరియు బొంతపాడు గ్రామాలలో





రూ.3.34 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టామనిఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయం కల్పించడంతో పాటు, రాకపోకలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడేలా ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని,ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల, సౌకర్యవంతమైన జీవనం ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నామని, గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం డివిజన్లోని ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించలేదని ప్రజలందరూ ఇది గమనించాలని

రానున్న ఎన్నికల్లో కూటమి జెండాను ఎగురవేయాలని కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ కొర్రపాటి నాగేశ్వరరావు ,గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు , రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు డివిజన్ పార్టీ అధ్యక్షులు బండ్లమూడి వెంకటేష్ , దాసరి వాసు ,ఆంజనేయులు , కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా చేసే ఈఎల్ఎస్ఆర్ లను ప్రతి నెల శుభ్రం చేయాలి ,

## కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 06,**

మంగళవారంనగరపాలకసంస్థప్రధానకార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీటి సరఫరా చేయడం ఇంజనీరింగ్ అధికారుల ప్రాధమిక భాధ్యత అని, ప్రతి ఒక్కరూ త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈఎల్ఎస్ఆర్ లను ప్రతి నెల నిర్దేశిత గడువు, ప్రమాణాల మేరకు శుభ్రం చేసి, తమకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఏఈల పరిధిలో పైప్ లైన్ లీకుల మరమత్తులను ఎప్పటికప్పుడు చేయాలని, లేకుంటే త్రాగునీటి కలుషితంతోపాటు రోడ్లు డ్యామేజి, ప్రజలకు అసౌకర్యం కల్గుతుందన్నారు. కలుషిత నీటి సరఫరా జరగడానికి వీలు లేదని, ఏఈలు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, ఎక్కడైనా లీకులు జరిగే అవకాశం ఉంటే తక్షణం నూతన పైప్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని, యూజిడి లైన్ మ్యాన్ హోల్స్ కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న త్రాగునీటి సరఫరాలో





నిర్లిప్త వైఖరి ఉండకూడదని, పిజిఆర్ఎస్, 103 కాల్ సెంటర్ల ద్వారా అందే ఫిర్యాదులకు వెంటనే అటెండ్ అవ్వాలని స్పష్టం చేశారు. వాటర్ మీటర్లకు సంబంధించి ఎక్కడా అవుట్ ఆఫ్ ఆర్డర్ అని ఉండడానికి వీలు లేదని, అటువంటి వాటికి డిస్ కనెక్షన్ చేసి, నూతన మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలని ఏఈలను ఆదేశించారు. డ్రైన్లలో పూడికతీత కాంట్రాక్టర్ కి 90 రోజుల నిర్వహణ కాలం ఉన్నందున, ప్రతి వారం ఏఈలు పర్యవేక్షణ చేసి, పూడిక ఉన్న ప్రాంతాల్లో తీయించాలన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయ్యి పనులు ప్రారంభించని పనులను క్యాన్సిల్ చేసి మరలా రీ టెండర్ పిలిచి, త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఏఈలను ఆదేశించారు. నగరంలో ఎక్కడా పాట్ హెల్స్ ఉండటానికి వీలులేదని, ఉన్న పాట్ హోల్స్ కు వెంటనే మరమ్మతులు నిర్వహించాలన్నారు. నగరంలో నిర్మించతలపెట్టిన పార్కులు ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంబించాలన్నారు.

సమావేశంలో ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, విష్ణు మూర్తి, వేణు గోపాల్, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# స్మిత్ మచ్చర్ సాహసానికి ప్రశంసలు ...

## "విద్వేషం కాదు, విధ్వంసం కాదు---మానవత్వమే మన పరమ మతం కావాలి"

**పెన్ పవర్, అక్టోబర్, 06,**

పై దుబాయ్ ఘటనలో 174మంది ప్రయాణీకుల ప్రాణాలను కాపాడిన స్మిత్ మచ్చర్ సాహసాన్ని ప్రశంసిస్తూ రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ అందించిన కవిత.

"సాహసానికి శతకోటి సెల్యూట్ !
గగనతలంలో ముంచుకొచ్చిన విపత్తు వేళ,
కలవరపడని కెప్టెన్ స్మిత్ మచ్చర్ ధైర్యం
వందల ప్రాణాలకు రక్షణ కవచమైంది!"





భయాన్ని జయించిన
అతని సమయస్ఫూర్తి,
మరణ ముఖం నుండి మనుషులను గట్టెక్కించిన
అమరదీపమైంది!
మానవ ప్రాణాల విలువ తెలియని మతోన్మాద విధ్వంసం---
నిలువెత్తు మానవత్వానికే తీరని మచ్చ!
""విద్వేషం కాదు, విధ్వంసం కాదు---
మానవత్వమే మన పరమ మతం కావాలి""!
ప్రాణదాతగా నిలిచిన ఓ వీరుడా...
నీ సాహసానికి ఈ జాతి యావత్తూ సమర్పిస్తోంది
శతకోటి సెల్యూట్ !!

# ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా తోపుడు బండ్ల వ్యాపారస్తులు సహకరించాలి - మున్సిపల్ కమిషనర్

**పెన్ పవర్, అక్టోబర్, 06,**

జగ్గయ్యపేట పట్టణంలో రోజు రోజుకి వాహనాల వల్ల ట్రాఫిక్ పెరుగుతుంది.ట్రాఫిక్ అంతరాయాలను దృష్టి లో పెట్టుకొని కోదాడ రోడ్డులో మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక డ్రైవ్ ను కొనసాగించారు.ఈ సందర్భంగా తోపుడు బండ్ల వారికి , ఫుట్ పాత్ పై నేమ్ బోర్డులను ఉంచుతున్న వ్యాపారస్తులకు మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇస్తూ




ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా సహకరించాలని అధికారులు కోరడం జరిగింది.దీనితో కొందరు వ్యక్తులు స్వచ్ఛందంగా సహకరిస్తూ ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా చూస్తామని చిన్న వ్యాపార వర్గాల వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసాదరావు, అసిస్టెంట్ సిటి ప్లానర్ వెంకట రమణ మరియు ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# మారేడుమిల్లి పర్యాటకానికి ఆధునిక సొగసులు

## అరోమా కానోపి ట్రైల్ ప్రాజెక్టుకు శ్రీకారం

**-ప్రకృతి ప్రేమికులకు సరికొత్త అనుభూతి కల్పించడమే లక్ష్యం**
**-ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**






**గంగవరం /మారేడుమిల్లి, పెన్ పవర్, అక్టోబరు 6:**

ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులకు సరికొత్త అనుభూతులను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మారేడుమిల్లి అటవీశాఖ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన అరోమా కానోపి ట్రైల్ ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ఆన్‌లైన్ ప్రారంభ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మారేడుమిల్లి ప్రకృతి అందాలకు మరింత ఆధునిక హంగులు అద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సహజసిద్ధమైన ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల తోటలు, సువాసనలు వెదజల్లే వృక్ష సంపదకు ఎలాంటి విఘాతం కలగకుండా అరోమా కానోపి ట్రైల్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఎత్తైన చెట్ల మధ్య నుంచి వెళ్లేలా నడక మార్గాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనున్నట్లు చెప్పారు. ఈ మార్గాల ద్వారా అడవి అందాలను, పక్షులను ఎత్తు నుంచి వీక్షించే అవకాశం కలుగుతుందన్నారు. అటవీ ప్రాధాన్యత, వృక్ష సంపద, జీవవైవిధ్యంపై పర్యాటకులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వివరణ కేంద్రాలను కూడా ప్రాజెక్టులో భాగంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గిరిజన సంస్కృతి, జీవనోపాధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**మారేడుమిల్లికి అంతర్జాతీయ గుర్తింపు**

పర్యాటక రంగంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో మారేడుమిల్లికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించే అవకాశాలు ఉన్నాయని శిరీషాదేవి అన్నారు. ప్రకృతి సౌందర్యానికి అనువైన మారేడుమిల్లిలో సాహస, ప్రకృతి పర్యాటకానికి అనుగుణంగా ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి రావడం ఈ ప్రాంతానికి ఎంతో ప్రయోజనకరమన్నారు. అరోమా కానోపి ట్రైల్ ప్రకృతి ప్రేమికులకు మరపురాని అనుభూతిని అందిస్తుందని తెలిపారు.

**వేతన సమస్యల పరిష్కారానికి కృషి**

మారేడుమిల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవిని వీఎన్‌జీఆర్‌ఎంజీ ఉద్యోగుల ప్రతినిధులు మందపల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ఏడేళ్లుగా వేతనాల పెంపు తదితర సమస్యలు పరిష్కారం కాలేదని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కార్యక్రమాల్లో ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ సభ్యుడు షేక్ సుభానీ, మండల పార్టీ అధ్యక్షుడు గురుకు శేషుకుమార్, సొసైటీ అధ్యక్షుడు పాము అర్జున్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కుర్ల రాజశేఖర్‌రెడ్డి, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి మమ్ములను ఎంపిక చేసినందుకు పూలగుచ్ఛం ఇచ్చి

## శుభాకాంక్షలు తెలిపిన.. --ఇటిక్యాల్ ప్యాక్స్ చైర్మన్ మరి పెల్లి శ్రీనివాస్ గౌడ్ పాలక వర్గం





**పెన్ పవర్, అక్టోబర్, 06,**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ లునూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ని జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి మమ్ములను ఎంపిక చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు ఎన్నికైన పాలకవర్గానికి సత్కరించి పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అనేక పద్ధతి ఉన్నాయని ఆ పద్ధతి చెరపడానికే సహకార సంఘాలు ఏర్పడ్డాయని అలాంటి సహకార సంఘం రైతులకు అనేక సూచనలు ఇవ్వాలని వారి బాగోగులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని రైతుల సేవనే మాధవసేవ అదే విధంగా పనులు చేయాలని ప్రతి సభ్యులు సంఘ సభ్యులు బాధ్యతయుతంగా పనిచేయాలని ఇది ఒక బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు

# స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి వడ్డె ఓబన్న వర్ధంతి వేడుకలు

**పెన్ పవర్, అక్టోబర్, 06,**

దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక యోధుడు అమరజీవి వడ్డె ఓబన్న వర్ధంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను వడ్డెర హక్కుల ఉద్యమ నేత, జాతీయ వడ్డెర సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బట్టుల లక్ష్మీకాంత్ రాజు వెల్లడించారు.

కర్నూలు నగరంలోని బీసీ భవన్ వద్ద ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ వేడుకల్లో భాగంగా అమరజీవి వడ్డె ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన త్యాగాలను స్మరిస్తూ ఘనంగా నివాళు లర్పించడం జరుగుతుంది. చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించనున్న ఈ వర్ధంతి వేడుకలకు బీసీ కులస్తులు, వడ్డెర సోదరులు మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరడమైనది.

సదా మీ సేవకుడు:బట్టుల లక్ష్మీకాంత్ రాజువడ్డెర హక్కుల ఉద్యమ నేత,




జాతీయ వడ్డెర సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు

# పేటలో ఘోర రోడ్డు ప్రమాదం: వ్యక్తి దుర్మరణం

**పెన్ పవర్, అక్టోబర్, 06,**

చిలకలూరిపేట పట్టణ పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. చిలకలూరిపేట నుండి చెరువు రోడ్డు వైపు వెళ్లే మార్గంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. చిలకలూరిపేట నుండి అటుగా వెళ్తున్న ఒక కారు, మలుపు వద్ద ఎదురుగా పల్సర్ బైక్‌పై వస్తున్న తన్నీరు శ్రీహరి అనే వ్యక్తిని బలంగా ఢీకొట్టింది. ?ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శ్రీహరి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మృతదేహాన్ని పరిశీలన మరియు పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# శ్రేయస్ సూపర్ సెంచరీ.. విండీస్‌పై భారత్ ఘన విజయం

- కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 43 బంతుల్లో 102 పరుగులతో అజేయ శతకం
- 172 పరుగుల లక్ష్యాన్ని 14.4 ఓవర్లలోనే ఛేదించిన టీమిండియా
- ఇషాన్ కిషన్‌తో కలిసి అయ్యర్ 137 పరుగుల అజేయ భాగస్వామ్యం
- ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లిన భారత్



వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ విధ్వంసకర సెంచరీతో కదం తొక్కాడు. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై, అయ్యర్ ఆడిన సుడిగాలి ఇన్నింగ్స్ ముందు వెస్టిండీస్ బౌలర్లు తేలిపోయారు. కేవలం 43 బంతుల్లోనే 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచిన అయ్యర్.. టీమిండియాకు అద్భుత విజయాన్ని అందించాడు. అతని బ్యాటింగ్ ధాటికి 172 పరుగుల లక్ష్యం చాలా చిన్నదిగా కనిపించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది.లక్నోలోని ఏకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 19.1 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. విండీస్ బ్యాటర్లలో షాయ్ హోప్ (52), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (56) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో నమన్ ధిర్ 3 వికెట్లతో సత్తా చాటగా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (21), సంజూ శాంసన్ (11) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 35 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ క్లిష్ట దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. ఆట స్వరూపాన్నే మార్చేశాడు. వచ్చినప్పటి నుంచే బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అతనికి ఇషాన్ కిషన్ (37 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. ఒకవైపు అయ్యర్ బౌండరీల వర్షం కురిపిస్తుండగా, మరో ఎండ్‌లో ఇషాన్ కిషన్ సంయమనంతో ఆడి వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు కేవలం 67 బంతుల్లోనే 137 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయ్యర్ తన కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షంగా మార్చేశాడు. ఫలితంగా భారత్ 14.4 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయం సాధించింది. తమ ఇన్నింగ్స్ లో మరో 20 పరుగులు చేసుంటే బాగుండేదని విండీస్ భావించినప్పటికీ, అయ్యర్ బ్యాటింగ్ తీరు చూశాక మరో 60 పరుగులు చేసినా కరీబియన్లు గెలవలేరని స్పష్టమైంది.ఇక ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ ఈ నెల 9న రాంచీలో జరగనుంది.

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు భారీ షాక్.. సగం ధరకే ప్రసార హక్కుల విక్రయం!



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. తమ దేశంలో జరిగే 25 అంతర్జాతీయ మ్యాచ్‌ల ప్రసార హక్కులను నిర్ణయించిన ధర కంటే దాదాపు సగం ధరకే విక్రయించాల్సి వచ్చింది. ప్రసార హక్కుల కోసం ప్రభుత్వ టెలివిజన్ సంస్థ 'పాకిస్థాన్ టెలివిజన్ కార్పొరేషన్' (పీటీవీ) మాత్రమే బిడ్ దాఖలు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.పీసీబీ ఇటీవల ప్రసార హక్కుల కోసం టెండర్ జారీ చేసింది. దీనికి రూ.600 మిలియన్లను (పాకిస్థానీ రూపాయలు) రిజర్వ్ ధరగా నిర్ణయించింది. గతంలో మాదిరిగా పలు సంస్థలు కలిసి కన్సార్టియంగా బిడ్ వేసే అవకాశం ఈసారి ఇవ్వలేదు. దీంతో పోటీ తగ్గిపోయింది. చివరకు పీటీవీ రూ.350 మిలియన్లకు బిడ్ వేసి హక్కులను దక్కించుకుంది. అంటే బోర్డు నిర్ణయించిన ధరతో పోలిస్తే దాదాపు రూ.250 మిలియన్లు తక్కువకే హక్కులు విక్రయించాల్సి వచ్చింది.కొత్త ఒప్పందంలో మొత్తం 25 హోమ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఇందులో ఐదు టెస్టులు, 14 వన్డేలు, ఆరు టీ20లు ఉన్నాయి. ఈ నెలలో పాకిస్థాన్.. శ్రీలంకతో మూడు టీ20లు ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో కలిసి ఏడు మ్యాచ్‌ల ట్రై సిరీస్ జరగనుంది. వచ్చే నెలలో శ్రీలంకతో రెండు టెస్టులు కూడా ఉన్నాయి.

పాకిస్థాన్ జాతీయ జట్టు ఇటీవలి ప్రదర్శన అంతంతమాత్రంగానే ఉండటం వల్ల స్పాన్సర్లు, ప్రకటనదారులు క్రికెట్‌పై పెద్దగా ఆసక్తి చూపడం లేదని పీసీబీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు గతంలో కన్సార్టియంగా ప్రసార హక్కులు తీసుకున్న కనీసం మూడు సంస్థలు పీసీబీకి ఇంకా బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో ఈసారి బిడ్ వేసేందుకు ఆసక్తి చూపిన సంస్థల సంఖ్య భారీగా తగ్గిపోయింది.బకాయిలు ఉన్న సంస్థలను బిడ్డింగ్ నుంచి పీసీబీ నిషేధించలేదు. అయినా అవి స్వచ్ఛందంగా పోటీకి దూరంగా ఉన్నాయని సమాచారం. గతంలో పాకిస్థాన్ క్రికెట్ ప్రసార హక్కుల్లో ఎక్కువ భాగం దక్కించుకున్న ఓ సంస్థ కూడా ఈసారి ఆసక్తి చూపలేదు.ఇక 2027 జనవరిలో ఐర్లాండ్‌తో మూడు టీ20లతో పాటు ఐర్లాండ్, జింబాబ్వే పాల్గొనే ఏడు మ్యాచ్‌ల ట్రై సిరీస్ కూడా ఈ ప్రసార ఒప్పందంలో ఉంది. అయితే అంతర్గత బోర్డు సమస్యల కారణంగా పాకిస్థాన్ పర్యటనకు జింబాబ్వే వచ్చే పరిస్థితిలో లేదని ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది.

ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్ 11వ సీజన్ సమయంలోనూ పీసీబీకి ప్రసార హక్కుల విషయంలో ఆశించిన స్పందన రాలేదు. గత సీజన్ హక్కులు దక్కించుకున్న ఓ ప్రసార సంస్థ ఇప్పటికీ బోర్డుకు బకాయి పడినట్లు సమాచారం. దీంతో పాకిస్థాన్ క్రికెట్ ఆర్థిక పరిస్థితిపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## 'ప్లేయర్స్ కెప్టెన్.. వ్యూహాల్లో చాలా షార్ప్'.. శ్రేయస్‌పై లక్ష్మణ్ ప్రశంసలు



ఆసియా క్రీడల్లో భారత జట్టుకు స్వర్ణం అందించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై హెడ్ కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రశంసలు కురిపించాడు. శ్రేయస్ ఆటగాళ్ల కెప్టెన్ అని కొనియాడాడు. ప్రతి ఆటగాడిని సౌకర్యంగా ఉంచుతూ, వారి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టే సామర్థ్యం ఉందని చెప్పాడు. కెప్టెన్‌గా అతడికి మంచి భవిష్యత్ ఉందని ఆశాభావం వ్యక్తం చేశాడు.జట్టు సమావేశాలకు ముందే శ్రేయస్ ప్రత్యర్థి బలాలు, బలహీనతలపై కసరత్తు చేస్తాడని లక్ష్మణ్ తెలిపాడు. ఫిట్‌నెస్‌కు కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తాడని చెప్పాడు. టీ20ల్లో ప్రత్యర్థి కంటే ఒకటి, రెండు అడుగులు ముందుండేలా వ్యూహాలు సిద్ధం చేసుకుంటాడని ప్రశంసించాడు.

జట్టులోని ప్రతి ఆటగాడి సామర్థ్యాన్ని శ్రేయస్ బాగా అర్థం చేసుకున్నాడని లక్ష్మణ్ అన్నాడు. పరిస్థితులకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోవడంలో అతడు చాలా చురుకుగా ఉంటాడని పేర్కొన్నాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్‌లోనూ ముందుండి జట్టును నడిపిస్తాడని చెప్పాడు.

శ్రేయస్ నాయకత్వంలో భారత్ ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో స్వర్ణాన్ని నిలబెట్టుకుంది. ఫైనల్లో పాకిస్థాన్‌ను 19 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 211/6 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 28 బంతుల్లో 61 పరుగులు చేశాడు. తిలక్ వర్మ 22 బంతుల్లో అజేయంగా 51 పరుగులు సాధించాడు.లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 192/6కే పరిమితమైంది. హసన్ నవాజ్ 51 బంతుల్లో 96 పరుగులతో పోరాడాడు. చివరి బంతికి శివమ్ దూబే అతడిని ఔట్ చేయడంతో భారత్ స్వర్ణం ఖాయం చేసుకుంది.జపాన్‌లో ప్రతికూల వాతావరణం, ప్రయాణ సమస్యలు, సాధనకు తక్కువ సమయం ఉన్నా ఆటగాళ్లు అద్భుతంగా సర్దుకుపోయారని లక్ష్మణ్ చెప్పాడు. కఠిన పరిస్థితుల్లోనూ సానుకూల దృక్పథంతో ఆడటం తనను ఆకట్టుకుందని తెలిపాడు. భారత క్రికెట్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవ లేదని పేర్కొన్నాడు.

# వెండితెర ప్రేమికులుగా రియల్ కపుల్స్







నిజజీవిత జంటలు వెండితెరపై అలరించడం ఎప్పుడూ ఒక ప్రత్యేక ఆకర్షణే. నిజ జీవితంలో ప్రేమించుకుని లేదా వివాహం చేసుకుని.. ఆ తర్వాత ఆన్-స్క్రీన్‌లోనూ జంటగా కనిపించి ప్రేక్షకులను అలరించిన జోడీల ట్రెండ్ ఇప్పుడు మరింత ఊపందుకుంటోంది. టాలీవుడ్ క్రేజీ కపుల్ విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకమైన -రణబాలి- చిత్రంలో జంటగా నటిస్తూ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతున్నారు. అలాగే బాలీవుడ్‌లో కొత్తగా పెళ్లయిన సోనాక్షి సిన్హా- జహీర్ ఇక్బాల్ జంటగా నటిస్తున్న -తు హై మేరి కిరణ్- సినిమా ట్రైలర్ అక్టోబర్ 6న విడుదల కానుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు స్టార్ కపుల్స్ రణ్‌బీర్ కపూర్ - ఆలియా భట్ కూడా సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం -లవ్ అండ్ వార్-తో వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారు.ఈ కోవలోనే మరికొన్ని రియల్ లైఫ్ జోడీల ఆన్-స్క్రీన్ ప్రయాణం కూడా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే -షేర్షా- చిత్రంతో అందరినీ అలరించిన సిద్ధార్థ్ మల్హోత్రా- కియారా అద్వానీ జంట మరో కొత్త సినిమా కోసం సన్నాహాలు చేస్తున్నారనే వార్తలు ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. అలాగే గతంలో -మహాసముద్రం- చిత్రంలో కలిసి నటించిన సిద్ధార్థ్ - అదితి రావ్ హైదరీల జోడీ కూడా రియల్ లైఫ్‌లో ఒక్కటైన తర్వాత మరో కొత్త ప్రాజెక్ట్‌లో కలిసి నటిస్తారనే ఆసక్తి అభిమానుల్లో ఉంది. ఇలా నిజ జీవితంలో జంటగా ఉన్న నటీనటులు వెండితెరపై కూడా తమ కెమిస్ట్రీని రిపీట్ చేస్తుండటం సినిమాపై అదనపు క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది.ఇక టాలీవుడ్ విషయానికి వస్తే.. ఇటీవల వివాహబంధంతో ఒక్కటైన నాగచైతన్య - శోభిత ధూళిపాల జోడీని వెండితెరపై ఎప్పుడెప్పుడు చూస్తామా? అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ రియల్ లైఫ్ జోడీని ఒకే ఫ్రేమ్‌లో చూడాలంటే ఏ దర్శకుడు సాహసం చేస్తారనే చర్చ టాలీవుడ్‌లో జోరుగా సాగుతోంది. త్వరలో అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్న దర్శకుడు చందు మొండేటి లాంటి టాలెంటెడ్ డైరెక్టర్లు వీరిద్దరితో ఎలాంటి కథతో సినిమా తెస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మొత్తానికి రీసెంట్ టైమ్స్‌లో రియల్ జోడీల ఆన్-స్క్రీన్ రొమాన్స్ ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని పంచుతోంది.కాస్త సీనియర్లలో అక్కినేని నాగార్జున, అమల జంట విషయానికి వస్తే.. వీరు పెళ్లికి ముందే పలు చిత్రాల్లో జంటగా నటించి ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. -కిరాయి దాదాలు-,-శివ-,-ప్రేమ యుద్ధం-, -అగ్ని పుత్రుడు- వంటి విజయవంతమైన చిత్రాల్లో వీరు కలిసి నటించారు. ఆ తర్వాత పరస్పరం ఇష్టపడి పెద్దల అంగీకారంతో 1992లో వివాహం చేసుకున్నారు. అయితే విశేషం ఏమిటంటే.. పెళ్లి అయిన తర్వాత అమల పూర్తి సమయం నటనకు దూరంగా ఉంటూ కేవలం వ్యక్తిగత జీవితం -జంతు సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. అందువల్ల వీరు పెళ్లి తర్వాత ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు.ఇక పలు చలనచిత్ర పరిశ్రమలలో (బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్) నిజ జీవితంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న నటీనటులు ఆన్-స్క్రీన్‌లోనూ జంటగా అలరించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. బాలీవుడ్‌లో రిషి కపూర్ - నీతూ కపూర్, అభిషేక్ బచ్చన్ - ఐశ్వర్య రాయ్, అజయ్ దేవగణ్ - కాజోల్, అలాగే ఇటీవలి కాలంలో దీపికా పదుకొణె - రణ్‌వీర్ సింగ్ వంటి జంటలు తమ నిజ జీవిత బంధానికి ముందో లేదా ఆ తర్వాతో సినిమాల్లో జంటగా నటించి మెప్పించారు. అలాగే టాలీవుడ్‌లో మహేష్ బాబు - నమ్రత (పెళ్లికి ముందు -వంశీ- చిత్రంలో), కోలీవుడ్‌లో సూర్య - జ్యోతిక (కాకా కాక, చంద్రముఖి తదితర చిత్రాలు), అజిత్ - శాలిని (అమరకలం), మాలీవుడ్‌లో బిజు మీనన్ - సంయుక్త వర్మ వంటి ఎంతోమంది రియల్ కపుల్స్ వెండితెరపై కూడా ప్రేమికులుగా- భార్యాభర్తలుగా నటించి తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను అలరించారు.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965